In the name of Allah the Most Gracious the Ever Merciful

بسم الله الرحمن الرحيم

Press Desk

Ahmadiyya Muslim Jama'at

INTRENATIONAL

(INDIA)

**PRESS RELEASE**

Dated: 29th April 2015

A Registered Religious and Charitable Society in India under the Societies Registration Act XXI 1860

పత్రికా ప్రకటన

**మానవుని మొదటి ప్రాధాన్యత ఆహారము, ఆహారము వ్యవసాయము లేనిదే లభించదు.**

**ఇమామ్ అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్**

ఒక దేశ ప్రగతి ఆ దేశ సంపద శక్తి, కర్మాగారము, వ్యాపారాముపై ఆధారపడియుండును. భారత దేశము ఒక విశాలమైన దేశము. దీని అర్ధ జనాభా కంటే అధికముగా ప్రజలు గ్రామీణ జీవితము గడుపుచున్నారు. ఆయా గ్రామాలలో జీవించుచున్న వారి ఆదాయ మార్గము వ్యవసాయము. మన దేశము ఒక సశ్యశ్యామలమైన దేశము. ఇక్కడి వాతావరణం అన్ని రకాల పంటలకు అనుకూలమైనది. కాని నేటి కాలములో వ్యవసాయమునకు ప్రాధాన్యత తగ్గించుచున్నట్లు మనము చూడవచ్చును. తద్వారా విధిలేక వ్యవసాయదారుడు వ్యవసాయమును వీడుచున్నాడు. దీని అనివార్య ఫలితము దేశములో ఆహార కొరత, అధిక ధర రూపంలో వెలువడును.

ఇమామ్ అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ తమ భారత పర్యటన 2008 సంౖౖలో తమ దైవ కాంతితో ఈ గంభీర సమస్యలను ముందే గ్రహించి బారత దేశ విలేఖరులతో మాట్లాడుచు ఇట్లు సూచించిరి.

"ఇప్పుడు నగరములు, పట్టణముల వైపు శ్రద్ధ గలదు. కొందరు గ్రామాలను వీడి నగరములు, పట్టణముల జనాభాను పెంచుచున్నారు. నిరుద్యోగమునకు ఇదే అతి పెద్ద కారణమగుచున్నది. ఎందుకనగా ఉద్యోగముల కంటే అధికముగా ఆశావాహుల సంఖ్య పెరుగుచున్నది. అందుకే వ్యవసాయమును పెంచుటకు ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించవలెను".

ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ స్వయముగా వ్యవసాయ ఆదాయ నిపుణులను విషయము ఇక్కడ చెప్పుకోదగినది. వారు ఘానా (ఆఫ్రీకా) చరిత్రలో మొదటి సారి గోధుమ పంటను పండించే విజయవంతమైన అనుభవము చేసి యున్నారు. వ్యవసాయమును ప్రగతి పథంలో నడిపించుటకు వారు ఇంకను ఇట్లనిరి.

"ఆది నుండి మానవుని మొదటి ప్రాధాన్యత ఆహారము. రెండవ ప్రాధాన్యత వస్త్రము. మూడవ ప్రాధాన్యత నివాసము. నేను చెప్పినట్లు మొదటి ప్రాధాన్యత ఆహారము, ఆహారము వ్యవసాయము లేనిదే లభించదు. మన ఆసియా ఉప ఖండ వాతావరణము అన్ని రకాల

వ్యవసాయమునకు అనుకూలమైనది. భారత దేశములో ఇటువైపు కొన్ని చర్యలు చెపట్టిన విషయములో సందేహము లేదు. ... మనము మన ప్రకృతి వనరులను వీలున్నంత వరకు వినియోగించక వాటిని వృధా చేయుచున్నాము. మన వద్ద అన్ని రకాల విజ్ఞానులు Horticulturist, Genetic Scientist మొ॥ వారున్నారు. అయినను క్రింది స్థాయిలో వ్యవసాయదారులకు సరియైన మద్దతు లభించడం లేదు. భారత దేశ వ్యవసాయదారుల దీన స్థితి దాగియున్న విషయము కాదు. ప్రతి రోజు తీవ్ర ఆందోళన కలిగించే సంఘటనలు జరుగచున్నవి. ఈ వ్యవసాయదారుల ప్రోత్సాహము కొరకు భారత దేశ పక్షములన్నియు తమ రాజీకయ ప్రయోజనములను పక్కకు పెట్టి వ్యవసాయదారుల క్షేమము, ప్రగతి కొరకు ఐక్యమై, నిరాశలోయున్న ఈ వ్యవసాయదారుల జీవితములో నూతన ఆశా కిరణం పుట్టించవలసిన అవసరము నేడు ఎంతైనా యున్నది. ఇందుకు తమ వంతు పాత్ర పోషించుచు, వ్యవసాయదారులను గౌరవించి, సాధ్యమైనంత వరకు వారికి సహాయము చేయవలెను.

దేశ ప్రగతిలో సానుకూల పాత్ర పోషించుట విశ్వాసములోని ఒక భాగము అయినందున అహ్మదియ్య ముస్లిం సంస్థ ఈ సానుభూతి బోధన ఇచ్చుచున్నది. ఈ అంతర్జాతీయ సంస్థ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం ప్రాణులతో సానుభూతిగా వ్యవహరించవలెనని బోధించుచు ఇట్లు ఉపదేశించిరి.

**"విశాల సానుభూతి బోధన లేని ధర్మము, ధర్మము కాదు. సానుభూతి భావము లేని వ్యక్తి మానవుడు కాదు"**. మరల వారిట్లనిరి.

**"నేను ఒక కరుణామయ తల్లి తన బిడ్డను ప్రేమించినట్లే, వాస్తవానికి అంత కంటే ఎక్కువే మానవజాతిని ప్రేమింతును"**.

అహ్మదియ్య సంస్థ స్థాపకుల ఈ ఉపదేశము మేరకు భారత దేశ సోదరులందరితో హృదయపూర్వక మనవి ఏమనగా కులమతాలకతీతంగా రాజకీయ, వర్గ పోరును విస్మరించి దేశ, జాతి సేవకు ఏకమై, దేశ ప్రగతి కొరకు సానుకూల పాత్ర పోషించగలరని పిలుపునిచ్చుచున్నాము.

END RELEASE

**మరింత సమాచారము కొరకు సంప్రదించగలరు.**
Incharge Press & Media. Ahmadiyya Muslim Jama'at India.
Qadian - 143516, Distt.Gurdaspur, Punjab, India.
Moblie: +91-99887 57988, Email: pressamjindia@gmail.com
Tel: +91-1872-500311, fax: +91-1872-500178